# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

## ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

మంగళవారం,ఆగష్టు,04,2026

పేజీలు : 6


### స్నేహితునికి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వెల్దండ: ఆగష్టు 3 (ప్రజాదర్బార్ ): మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన కోవూరి వినోద్ మండల కేంద్రంలోని పాఠశాలలో చదువు కున్నాడు.అనారోగ్యంతో వినోద మహబూబ్‌నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తిడుకుంటున్నాడు. 1999 సంవత్సరం లో కలిసి చదువు కున్న తోటి స్నేహితులు 37 వేల రూపాయలను ఆరోగ్య ఖర్చుల కోసం సోమ వారం అందజేశారు.ఆపదలో ఆదుకున్నందుకు వినోద్ తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపాడు ఈ కార్యక్రమంలో బిక్కుమాండ్ల,శ్రీనివాస్ రాకేష్,శేఖర్ మల్లి ఖార్జున్,విజయ చారి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- పాడైన కూరగాయల సరఫరాపై ఆగ్రహం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
- కంప్యూటర్ విద్యను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలి
- విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడంలో రాజీ లేదన్న ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా ప్రతినిధి అగష్టు 03 (ప్రజా దర్బార్ ): వనపర్తి శాసనసభ్యులు శతూడి మేఘారెడ్డి సోమవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలించారు.ముందుగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి చదువు, వసతి, భోజనం, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి అక్కడ వినియోగిస్తున్న వంట సామగ్రి, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలను స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాడైపోయిన కూరగాయలను సరఫరా చేసిన విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, నాసిరకం, పాడైన కూరగాయలను సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే సంబంధిత బిల్లుల చెల్లింపును తక్షణమే నిలిపివేసి పూర్తి విచారణ నిర్వహించాలని సూచించారు.అనంతరం విద్యార్థుల ఆధునిక విద్య కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంప్యూటర్లు నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే, వాటిని వెంటనే మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.డిజిటల్ విద్య ప్రతి విద్యార్థికి అందేలా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వృథా కాకుండా చూడాలని స్పష్టం చేశారు.ఉపాధ్యాయుల హాజరు రికార్డును పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని హెచ్చరించారు.ప్రతి విద్యార్థి సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకునేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల్లో నాణ్యమైన విద్య, డిజిటల్ సౌకర్యాలు, మెరుగైన వసతి, పోషకాహారం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో పొందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, సర్పంచ్ మద్దిలేటి, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యతగా పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



వనపర్తి జిల్లా ప్రతినిధి అగష్టు 03 (ప్రజా దర్బార్ ): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారునికి సమాచారమివ్వాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు.హోసోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు.హోఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరమే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 2 దరఖాస్తులు వచ్చాయి. హోనేటి ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్, బండి లక్ష్మీపతి డిమాండ్




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా దర్బార్ ) దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి పిలుపు మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దళిత హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్ బండి లక్ష్మీపతి పాల్గొని మాట్లాడుతూ దళిత సామాజిక వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపైప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్అభయహస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల సంక్షేమ నిధులను వెంటనే విడుదల చేయాలని దశాబ్దాలుగా దళితులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములపై పరిమితులను తొలగించి, సంపూర్ణ యాజమాన్య హక్కులు (పట్టాలు) కల్పించాలి. బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళిత కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి ,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించకుండా, దళితుల విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కోసం పూర్తిస్థాయిలో విడుదల చేయాలని నిరుపేద దళితులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలి.డప్పు కళాకారులకు అధికారిక గుర్తింపు కార్డులు అందజేసి, నెలకు 10,000 గౌరవ వేతనం అందించాలి.స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలి.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువకులకు వెంటనే రుణాలనుమంజూరు చేయాలిప్రభుత్వం దళితుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని నాయకులుహెచ్చరించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ చెన్నయ్య కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి సభ్యులు వంకేశ్వరం శ్రీనివాసులు, డి హెచ్ పి ఎస్ జిల్లా సమితి సభ్యులు కొత్త రామస్వామి, చిన్నపాగా శ్రీను, బాల పేరు, శివశంకర్, కురుమయ్య, పేరుమలి శ్రీను, దుర్గ, బండి బాల పేరు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లకు రెండు నెలల పెండింగ్ వేతనాలు - వెంటనే ఇవ్వాలి అని జిల్లా సిఐటియు డిమాండ్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 ( ప్రజా దర్బార్): ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తు న్న స్వీపర్ లకు జూన్ జూలై నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటీ యూ జిల్లా అధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశా రు.సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు కి వినతిపత్రం అందించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జోగు లాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ లకు గత 2 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని తెలిపారు. కార్మికులు చేస్తున్న పనికి,వాళ్లకు ఇస్తున్న వేతనానికి చాలా వ్యత్యాసం ఉందని, అయినప్పటికీ వేతనాలు చెల్లింపులు తీవ్ర వివక్షతను నిర్లక్ష్యాన్ని ప్రదర్శి స్తున్నారని విమ ర్శించారు. కార్మికులకు ఇచ్చే వేతనాన్ని సైతం నెలల తరబడి పెండింగ్ లో ఉంచడం సరైంది కాద న్నారు.గత విద్యా సంవత్సరం లో కార్మికులకు వేతనాల చెల్లింపులో అనేక లోపాలు జరిగాయని ఈ విద్యా సంవత్సరం ఆ విధంగా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.బడ్జెట్ వచ్చినప్పటికీ విద్యా శాఖ అధికారుల సమన్వయ లోపం వల్ల కార్మికులకు ఇచ్చే వేతనాలు ఆలస్యంగా చెల్లించారని అన్నారు. నేరుగా కార్మికుల ఖాతాలో నగదు జమ చేయకుండా మహిళా సంఘాలకు అప్పచెప్పడం వల్ల కొంతమంది అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ లు డబ్బులు ఇస్తేనే కార్మికుల వేతనాలు ఇస్తామని మొండిగా వ్యవహ రించారని తెలిపారు. విద్యాశాఖ నుండి నేరుగా పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ల ఖాతాలోకి వేతనం జమ చేసే విధంగా



చర్యలు తీసుకోవాలని కోరారు.కొన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కార్మికులకు ఇచ్చే వేతనాల నుండే పాఠశాల పరిశుభ్రతకు అవసరమైన మెటీరియల్ తెచ్చుకోవాలని సూచిస్తున్నారని, వచ్చే తక్కువ వేతనంలో మెటీరియల్ ఎంత తీసుకోవాలి, కుటుంబాన్ని ఏ విధంగా పోషించు కోవాలని ప్రశ్నించారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే గ్రాంట్స్ లో నుండి పరిశుభ్రతకు అవసరమైన మెటీరియల్ తెప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల వేతనాలు చెల్లింపులో జాప్యం చేయడం వల్ల కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నెల నెల వేతనం సక్రమంగా ఇవ్వడంతో పాటు, 12 నెలల వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజేష్, స్వీపర్ల సంఘంపట్టణఅధ్యక్షుడురఘు ,కార్మికులు మల్లమ్మ, తస్లీమా,హసీనా,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే బిసి సంక్షేమ మహిళా డిగ్రీ కళా శాలలో

### - అతిథి అధ్యాపకుల నియామకాలు...



ధరూర్ ఆగస్టు 3 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల్ జిల్లా, అల్లంపూర్ ధరూర్ పెట్రోల్ బంక్ వద్దగల మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస మహిళా డిగ్రీ కళాశాల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుల నియమకాలు అలంపూర్,లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ హుసేనప్ప ఒక ప్రకటనలో తెలిపారు. నియామక వివరాలు, బోధించే సబ్జెక్టులు,ఇంగ్లీష్. కంప్యూటర్ సైన్స్ ,అర్హత, సంబంధిత సబ్జెక్టులో పీజీ ,లో 55% మార్కులు ( నెట్ సెట్ పిహెచ్డి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందిఎంపిక విధానం మహాత్మ జ్యోతిబాపూలే సంస్థ నిబంధనలు మరియు మార్గద ర్శకాల ప్రకారం ఎంపిక ప్రక్రియ ఉంటుంది.ఇంటర్వ్యూ తేదీ ఆ సమయం,10 ఆగస్టు 2026, ఉదయం 10:00 గంటలకు. ఇంటర్వ్యూ వేదిక, మహాత్మ జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాల, పెట్రోల్ బంక్ దగ్గర, ధరూర్, జోగులాంబ గద్వాల జిల్లాకేవలం మహిళా అభ్య ర్థులు మాత్రమే ఈ ఇంట ర్వ్యూలకు అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లు మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నేరుగా వాక్-ఇన్ ఇంటర్వ్యూకి హాజరుకాగలరు అని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అమ్మ కోసం ఒక చెట్టు నాటుద్దాము పర్యావరణ కాపుడుద్దాము

### - పి శంకర్ గౌడ్ సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు

వనపర్తి జిల్లా ప్రతినిధి అగష్టు 03 (ప్రజా దర్బార్ ) వనపర్తి మండల పరిధిలో రేడియంట్ ఉన్నత పాఠశాల పెద్దగూడెం శివారులోని స్కూల్‌లో అమ్మ కోసం ఒక చెట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మరియు స్కూల్ డైరెక్టర్ కౌసల్య పాల్గొన్నారు, ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడారు. ప్రతి వ్యక్తి తన తల్లి పేరు మీద కనీసం ఒక చెట్టు నాటాలి అన్నారు. అమ్మ మనకు జన్మనిస్తుంది, చెట్టు మనకు జీవితాన్ని ఇస్తుంథి అందుకే అమ్మకు, చెట్టుకు ఉన్న సంబంధాన్ని శంకర్ గౌడ్ గుర్తు చేస్తారు. చెట్లు గాలి కాలుష్యాన్ని తగ్గించి మనకు స్వచ్ఛమైన గాలి ఇస్తాయి.వర్షాలు బాగా కురవడానికి, భూగర్భ జలాలు పెరగడానికి చెట్లు చాలా అవసరం చెట్టు నాటిన తర్వాత దానిని అమ్మలాగే ప్రేమగా పెంచాలి అన్నారు.కౌసల్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల పిల్లల్లో కూడ పర్యావరణ స్పృహ పెరుగుతుంది అన్నారు.ఒక చెట్టు పెంచడం అంటే భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ ఇవ్వడం అమ్మ ఆరోగ్యంగా ఉంటే ఇల్లు ఆరోగ్యంగా ఉంటుంది. చెట్టు ఆరోగ్యంగా ఉంటే భూమి ఆరోగ్యంగా ఉంటుంది అన్ని అన్నారు. ప్రిన్సిపాల్ ఉప్పరి



తిరుమలేష్ మాట్లాడారు ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజు, కూడ చెట్టు నాటలీ. చెట్టు నాటడం చిన్న పని, కానీ దాని ఫలితం చాలా పెద్దది.మనమందరం మన అమ్మ పేరు మీద ఒక చెట్టు నాటి ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో లో ప్రిన్సిపాల్ ఉప్పరి తిరుమలేష్, వైస్ ప్రిన్సిపాల్ రాము, ఎకో క్లబ్ కన్వీనర్ శృతి ఉపాధ్యాయులు ,నరేష్,శాంతయ్య, రాహుల్, శ్రీనివాస్, రాజిత, సావిత్రి, సాత్విక, రామేశ్వరి, ఖదీరున్నీసా,సరోజ,అఖిల్, పీఈటీ వెంకటేష్,మరియు తల్లిదండ్రులు తథితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో బిజ్వారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదాం

- గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అనునిత్యం కృషి.
- గ్రామ అభివృద్ధికై గ్రామసభలో పలు అంశాల పై తీర్మానించిన గ్రామ సర్పంచ్,వార్డ్ మెంబర్ లు.
- వై.శైలజా శ్రీనివాస్ రెడ్డి



మల్దకల్ ఆగస్టు 03 ( ప్రజా దర్బార): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభ సమావేశానికి గ్రామ సర్పంచ్ వైశైలజ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావే శంలో ఆమె మాట్లాడుతూ... బిజ్వారం గ్రామాన్ని రాష్ట్రస్థాయి లో స్వచ్ఛ భారత్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు. ముఖ్యంగా ప్రధాన కూడలిలో చెత్తచెదారం లేకుండా పరిశుభ్రత ను పాటించాలని చూపించారు. డ్రైనేజీ కాలువలలో చెత్త చెదారం వేయడం వల్ల విష జ్వరాలు ప్రబలించే అవకాశం ఉందని అన్నారు. ఇళ్ల ముందు మురికి నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ పూర్తిస్థాయిలో ప్రతి ఇంటికి అందేందుకు నా వంతుగా కృషి చేస్తానని అన్నారు.వీధులలో గ్రామ ప్రజలకు ఎవరికి ఏ సమస్య వచ్చినా ఎల్లవేళలా పరిష్కరించి కృషి చేసేందుకు నా వంతుగా సహకరిస్తారని అన్నారు. గ్రామ అభివృద్ధికై ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాపకండ్ల కర్రెన్నపంచాయతీ కార్యదర్శి,జిపిఓ వార్డు మెంబర్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్,అగ్రికల్చర్ ఏఈఓ, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిట్లి పర్వతాలు మృతి.. కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



వనపర్తి జిల్లా ప్రతినిధి అగష్టు 03 (ప్రజా దర్బార్ ): పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామానికి సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్ సోదరుడు బిట్లి పర్వతాలు మృతి.. కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బిట్లి పర్వతాలు ప్రమాదవశాత్తు కుంటలో మునిగి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. ప్రస్తుత పెద్దమందడి మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్ సోదరుడైన పర్వతాలు చేపల వేట కోసం కుంటలోకి వెళ్లగా, కాళ్లకు వల చుట్టుకోవడంతో బయటకు రాలేక నీటిలో మునిగిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషాద ఘటన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.సోమవారం జగత్‌పల్లి గ్రామానికి చేరుకుని పర్వతాల పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు.అదే గ్రామానికి చెందిన చవ్వ బాలమ్మ కూడ అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె పార్థివ దేహానికి సైతం మాజీ మంత్రి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, జగదీశ్వర్ రెడ్డి, నాగన్న యాదవ్, సయ్యద్ జమీల్, చిట్యాల రాము,పలువురు , పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చొరవతో రైతులకు పంట నీరు



శ్రీరంగాపూర్ ఆగష్టు 3(ప్రజాదర్బార్ ): తాటిపాముల గ్రామంలోని వీరసముద్రం చెరువుకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి, అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటికే మల్లపల్లి చెరువుకు నీటి విడుదల ప్రారంభమైంది. వారం రోజుల్లోపు తాటిపాముల వీరసముద్రం చెరువుకు కూడా నీరు చేరేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.భీమా-2 కాలువ ద్వారా నీటి సరఫరా జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దుక్కి వేసి నాట్లు వేయడానికి ఎదురుచూస్తున్న రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చెరువును పూర్తిస్థాయిలో నింపేందుకు జిల్లా యంత్రాంగం, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు,నీటి వనరులు నిండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.రైతులందరికీ భరోసా -- త్వరలోనే వీరసముద్రం చెరువు నిండుతుంది. పుష్కలంగా సాగు చేసి మంచి దిగుబడులు సాధించుకోవచ్చు అని తెలిపారు.

# కావలి బుచ్చన్న గుండె పోటుతో మృతి

పెబ్బేర్ ఆగస్టు 03(ప్రజాదర్బార్):పెబ్బేర్ మండలం తిప్పాయపల్లి గ్రామానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి వ్యక్తిగత అంగరక్షకుడు(గన్ మెన్) రామకృష్ణ తండ్రి కావలి బుచ్చన్న గుండె పోటుతో హఠాన్మరణం చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండగలరని.భవిష్యత్తులో ఏ సహాయం కావాలన్నా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే తో పాటు పెబ్బేర్ మండల ప్రెసిడెంట్ యాపర్ల రామ్ రెడ్డి టౌన్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి యుగంధర్ రెడ్డి వెంకటరమణ షకీల్ చెలిమిళ్ల రాముడు రణధీర్ రెడ్డి సునీల్ మాలపల్లి సురేందర్



గౌడ్ తిప్పాయపల్లి సర్పంచ్ రాముడు మహేశ్వర్ రెడ్డి వీరస్వామి తదితరులు నివాళులు అర్పించడం జరిగింది.

# ఎస్ బి ఐ బ్యాంకు మంజూరు అయినా సందర్భంగా మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్న అమరచింత వాసులు



అమరచింత ఆగస్టు 3 (ప్రజా దర్బార్): అమరచింత మండల ప్రజల దశాబ్దాల కల నెరవేరుతున్న శుభవేళ స్థానికంగా ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. అమరచింతకు ఎస్.బి.ఐ బ్యాంక్ మంజూరు కావడంలో కీలక పాత్ర పోషించిన మహబూబ్‌నగర్ (పాలమూరు) ఎంపీ శ్రీమతి డి.కె. అరుణ కి అమరచింత ప్రజలు మరియు ప్రజాప్రతినిధులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆగస్టు 3వ తేదీన హైదరాబాద్‌లోని ఎస్.బి.ఐ పాలన భవనంలో బ్యాంక్ ఉన్నతాధికారులతో జరిపిన కీలక చర్చల అనంతరం, అమరచింతకు నూతన ఎస్.బి.ఐ బ్రాంచ్ మంజూరు చేస్తున్నట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఈ వార్తతో అమరచింత డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాలన భవన ప్రాంగణంలోనే తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. నాయకులకు ఘన సత్కారం సంబరాలు అమరచింతకు ఎస్.బి.ఐ బ్యాంక్ సాధన కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు ఈ సందర్భంగా డెవలప్‌మెంట్ ఫోరం సభ్యులు ఘనంగా సన్మానం చేసి, మిఠాయిలు తినిపించారు: బీజేపీ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అమరచింత బీజేపీ అధ్యక్షురాలు డాక్టర్ లావణ్య కి, సీనియర్ నాయకులు మరాఠీ అశోక్ కి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కృషిని కొనియాడిన ప్రతినిధులుఈ కార్యక్రమంలో పాల్గొన్న అమరచింత డెవలప్‌మెంట్ ఫోరం సభ్యులు ఫిరోజ్ రాజ్, సత్యేందర్, కొంగరి భాస్కర్, నరసింహులు గౌడ్, విలేఖరి రఘు మరియు ఎస్. రవికుమార్ మాట్లాడుతూ గతంలో పలుమార్లు జరిపిన సర్వేలలో నెగటివ్ నివేదికలు వచ్చినా కూడా పట్టువదలకుండా, ఎంపీ డి.కె. అరుణ దృష్టికి సమస్యను తీసుకెళ్లి ప్రత్యేక చొరవ చూపడం జరిగింది. లక్ష్మీకాంత్ రెడ్డి , డాక్టర్ లావణ్య మరియు స్థానిక నాయకులు పదేపదే అధికారులను, ఎంపీ ని సంప్రదిస్తూ బ్యాంక్ మంజూరయ్యేలా చేసిన కృషి ప్రశంసనీయం.ఈ బ్యాంక్ మంజూరుతో అమరచింత మండల పరిధిలోని రైతులు, వర్తకులు, విద్యార్థులు మరియు సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలు సులభతరం కానున్నాయి.

# చిన్న ఆంజనేయులు పార్థివదేహానికి బిఆర్ఎస్ నేత మండ్ల రామకృష్ణ నివాళులు

ఆత్మకూర్ , ఆగస్టు 3 ( ప్రజాదర్బార్): పాము కాటుతో అకాల మరణం చెందిన అమరచింత మండలం సింగంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ చిన్న ఆంజనేయులు పార్థివదేహానికి ఆత్మకూరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండ్ల రామకృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విషయం తెలుసుకుని గ్రామానికి చేరుకున్న ఆయన, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ గాఢ సానుభూతిని తెలియజేసి, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం భీమన్న, గ్రామ సర్పంచ్ మన్నెం, మాజీ సర్పంచ్ రఘు, ఉపసర్పంచ్ నారి, నాయకులు వెంకటన్న, బ్రహ్మేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహించాలి

## - జిల్లా ఎస్పీ సునిత రెడ్డి

వనపర్తి ఆగస్టు 3 (ప్రజాదర్బార్): కొత్తకోట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం.విక్రమ్ సోమవారంజిల్లా పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాఎస్పీ, నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి చట్ట ప్రకారం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంపొందించేలా ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఎం. విక్రమ్ గతంలో మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ, తాజాగా బదిలీపై కొత్తకోట పోలీస్ స్టేషన్‌కు వచ్చారు.ఇంతకుముందు కొత్తకోట ఎస్సైగా పనిచేసిన




శివానందం బదిలీపై వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఎం. విక్రమ్ మాట్లాడుతూ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తానని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరించి నేరరహిత సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలని కోరారు.

# వ్యవసాయ కూలీలకు 7500 జీవనభృతి చెల్లించాలి 20 కేజీల బియ్యం ఇవ్వాలి

## - అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్

ఆత్మకూర్, ఆగస్టు 3(ప్రజాదర్బార్): ఈరోజు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పిలుపులో భాగంగా మండల తాసిల్దారులకు వినతులు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది ఆత్మకూర్ తాసిల్దార్ కార్యాలయం లో సూపరిండెంట్ వెంకటయ్య సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,2026 సంవత్సరం కరీఫ్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఏలినినో ప్రభావంతో వర్షాభావం ఏర్పడింది వర్షాలు పడక రైతాంగం కూలీలు తీవ్రంగా నష్టపోయారు వ్యవసాయ కార్మికులకు చాలా గ్రామాల్లో పనులు లేక ఒక పూట దొరకడం కష్టంగా మారింది బ్రతుకు భారమై వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే ప్రమాదం వచ్చింది రాష్ట్రవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయి వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది కనుక 200 రోజులు కూలీలకు పనులు కల్పించాలి ,కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మార్చి అమలు చేస్తున్న వి బి జి రామ్ పథకంలో రాష్ట్రాలకు 40 శాతం వాటా విధించడం కొలతల ప్రకారం చెల్లింపు చేయడం పనులు చేయలేని పరిస్థితిలో కూలీలు ఉన్నారు కూలీలకు గిట్టుబాటు ధర కల్పించాలి కనుక కేంద్ర రాష్ట్ర



ప్రభుత్వాలు కరువు నివారణ చర్యలు చేపట్టాలి కార్మికులకు ఉపాధి కల్పించాలి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం, డిమాండ్స్ వ్యవస్థ వ్యవసాయ కూలీలకు జీవన భృతి కరువు సాయం కింద నెలకు 7500 ఇవ్వాలి,ప్రతి కుటుంబానికి 20 కేజీల బియ్యం ఇవ్వాలి, కరువు సాయక చర్యలు చేపట్టాలి,కరువు జిల్లాగా ప్రకటించాలి,కూలీలకు 200 రోజులు పని కల్పించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు స్టీఫెన్ నాయకులు హోసన్నా వెంకటన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు

# ఎగ్జిక్యూటివ్ ఇంజనీయార్ వినతిపత్రం సమర్పించిన పెబ్బేర్ టౌన్,రూరల్ బిజెపి నాయకులు



పెబ్బేర్ ఆగష్టు 03( ప్రజాదర్బార్): పెబ్బేర్ మండలంలో చాలా గ్రామాల్లో మడికట్టు పొలాల్లో వరి ఎక్కువగా పండుతుంది ఈ పెబ్బేర్ మండల జీవనధారం వరి పంట ఈ ఆరుతడి పంటలకు జూరాల ఎడమ కాలువ ద్వారా నిరంతరం నీటినందించి రైతులను ఆదుకోవాలని అయోమయంలో ఉన్న రైతులకు ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ కి పెబ్బేర్ మండల రైతుల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించిన బిజెపి నాయకులు.ఇట్టి కార్యక్రమంలో బిజెపి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతికుమార్ నాయుడు కిసాన్ మోర్చా పెబ్బేరు మండల అధ్యక్షులు నరసింహనాయుడు , జనరల్ సెక్రటరీలు సర్వేష్ గౌడ్,మోతే రాఘవేంద్ర,గోవింద్ నాయుడు,దేవేందర్, వెంకట్రాం రెడ్డి,శాగాపూర్ రఘు, బిజెపి మండల కార్యదర్శి శేఖర్ గంధం శివ తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

## - అమరచింత మండల సదస్సులో కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల నాయకుల పిలుపు



అమరచింత ఆగస్టు 3 (ప్రజా దర్బార్): వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోహౌని జి ఎస్ భవన్ లో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎన్ రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ అజయ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్ మాట్లాడుతూ ఆగస్టుహౌహౌ9న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితోహౌహౌఈనెల 10నహౌహౌవనపర్తి జిల్లా కేంద్రలో జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. 29 లేబర్ చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్హౌహౌతీసుకొచ్చి ఏప్రిల్ ఒకటి నుంచి దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్నారు , 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ 12 గంటలకు పని దినాన్ని తీసుకురావడం, కార్మికులకు తీరని నష్టం చేసే విధంగా ఉన్నాయని వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి 29 కార్మిక చట్టాలని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుపేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసి వీబీ రాంజీ పేరుతో ఉపాధి హామీని నీరుగార్చే విధంగా రాష్ట్రం వాటా 40% ఇస్తే కేంద్రం వాట 60% జమ చేస్తామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని గత ప్రభుత్వాలు 90% కేంద్రం నుంచి నిధులు ఇచ్చే వాళ్ళని వెంటనే విబి రాంజీ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ఎంఎస్పి చట్టాన్ని అమలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. భారతదేశానికి స్వతంత్రం రాకముందు ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమని రగిలించి భారత దేశ ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వాళ్లని ఈ దేశం నుంచి తరిమేసినరు, కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకి కారు చౌకగా ప్రభుత్వ రంగ సంస్థలను భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపాన్ని ధ్వంసం చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు ఇతర దేశాలకు చౌకగా అమ్మేయడం జరుగుతుందని అందులో భాగంగానే భారతదేశ కార్మిక వర్గాన్ని వ్యవసాయ కూలీలను రైతాంగాని పరోక్షంగా బడా కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలు తీసుకురావడం సరి అయినది కాదని ఈనెల 10న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే జైల్హౌహౌబరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఖండించాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో భారతదేశ ప్రజల యొక్క మౌలిక హక్కులని కాపాడడం కోసం కార్మిక వర్గాన్ని నిలబెట్టడం కోసం ఎంతటి త్యాగానికైనా కార్మిక వర్గం ముందుండి పోరాడుతుందని ఇలాంటి మోడీలను ఎంతోమందిని ఇంటికి పంపిందని అలాంటి నరేంద్ర మోడీ కార్మికులతో చెలగాటమాడుతున్నాడని రాబోయే కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కార్మికులు కర్షకులు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బుచ్చన్న, ప్రభాకర్, నాగేంద్రమ్మ, కాకి శ్రీను, సునీల్, మంజుల, రషీదా, చిన్న, మోహన్, రాజు, తిరుమల శ్రీను, భగవంతుడు, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మనిర్భర్ పథకం కింద పప్పు ధాన్యాలు

## - జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లాలో ఆత్మ నిర్భాన్ పథకం కింద అప్పుధాన్యాలు కందులు మరియు మినుముల విత్తనాలు రాయితీ ధరపై జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ కార్యాల యాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.కందులలో సి ఆర్ జి -176, డబ్ల్యూ ఆర్ జి -93, ఎల్ ఆర్ జి -52, ఏ ఎస్ హెచ్ ఏ ( ఐ సి పి ఎల్-87119) రకాల విత్తనాలు, అలాగే మినుములలో విబి ఎన్-8, వివిఎన్-10 రకాల విత్తనాలు మండల వ్యవసాయ కార్యాల యాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ ఆరుతడి పంటలను సాగు చేసి ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు ఈ విత్తనాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# మృతురాలికుటుంబానికి ఆర్థిక సాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ:- ఆగష్టు 3 (ప్రజాదర్బార్ )మండల పరిధిలోని రాఘుయిపల్లి గ్రామానికి చెందిన కోనేటి లచ్చుమామ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.ఈ విషయంతెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులనుపరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈసందర్భంగా మృతురాలి కటుంబానికి రూ.5,000 వేల రూపాయలు ఆర్థిక సాయాన్నిఅందజేసి, కుటుంబానికి తన వంతు అండగా నిలిచారు. కష్టకాలంలో ధైర్యంగాఉండాలనికుటుంబసభ్యులకు సూచిస్తూ,అవస రమైన సహాయ సహకారాలుఅందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దండ బిఆర్ఎస్ పార్టీమండలఅధ్యక్షులు మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఎంపిటిసినిరంజన్,ఉప సర్పంచ్ కొండల్ యాదవ్,వెంకటయ్య,మెండే శ్రీను అంజి మాస్టర్,గణేష్,అశోక్, పాపా,గిరి,మల్లేష్, సుదర్శన్, సురేష్,నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు మొదటి టీకా ముర్రుపాలే (కొలెస్ట్రామ్)శిశు ఎదుగుదలలో వీటి పాత్ర కీలకం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (ప్రజా దర్బార్) ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి ఏడవ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు పాలెం గ్రామపంచాయతీ నందు అంగన్వాడి సెక్టారుస్థాయి తల్లిపాలవారోత్సవాలు వైద్య ఆరోగ్యశాఖ మరియు శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా పాలెం వైద్యాధికారి డాక్టర్ ప్రియాంకమాట్లాడుతూ బిడ్డకు అమ్మ పాలు అమృతంతో సమానమని బిడ్డ పుట్టిన అరగంట నుండి ముర్రుపాలు (కొలెస్ట్రామ్) త్రాగించాలని అట్టి పాలలో శిశువుకు అవసరమయ్యే ప్రోటీన్లు క్రొవ్వులు లాక్టోస్ సోడియం క్యాల్షియం ఫాస్ఫరస్ కార్బోహైడ్రేట్స్ ఉంటాయని కాబట్టి మూఢాచారాలు నమ్మకుండాఅట్టిపాళ్ళు తప్పనిసరిగా తాగించాలని సూచించడం జరిగిందిశిశువుకు తల్లిపాలు ఇవ్వడం వలన శిశువు ఎదుగుదలలో వీటి ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని భవిష్యత్తులో మధుమేహము అధిక రక్తపోటు పసిరికల బారిన పడకుండా నియంత్రించగలుగుతాయని శిశువుకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి బిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుందని అదేవిధంగా రొమ్ము క్యాన్సరు అండాశయ క్యాన్సరు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు పిల్లలకు ఆరు నెలల పాటు తల్లిపాలు ఇవ్వడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి మానసిక శారీరకఎదుగుదలలో ముందు ఉంటారని తల్లిపాలలో విటమిన్ ఏ మరియు కె ఎక్కువగా ఉంటావని తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాస్ రామకృష్ణ ఉపసర్పంచ్ గోవిందు శ్రీనివాసులు ఆరోగ్య విస్తరణ అధికారి బాదం రాజేశ్వర్ మెడికల్ కళాశాల డాక్టర్ సంతోష్ పి హెచ్ ఎన్ లు జయశిల సుభాషిని హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ ఏఎన్ఎంలు మల్లికా సరస్వతి ఆశా వర్కర్ జయమ్మ విజయ లీలషమీంఅంగన్వాడి సూపర్వైజర్ రేణుక గౌడ్ మరియు వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు గ్రామంలోని గర్భిణీ స్త్రీలు పాలిచ్చు తల్లులు పాల్గొనడం జరిగింది

# తిర్మలాపూర్ గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ గ్రామ స్థాయి సమావేశం నూతన కమిటీ ఎన్నిక




అమ్రాబాద్ ఆగస్టు 3 (ప్రజా దర్బార్) నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంతిర్మలాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్--ఎంఎస్పీ గ్రామ స్థాయి సమావేశంఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పదర మండల ఇంచార్జి కొయ్యల వెంకటేష్ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి మద్దిలేటి మాదిగ, జిల్లా అధ్యక్షుడు రాజు మాదిగ, జిల్లా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాదిగ సమాజం ఆర్థికఅసమానతలను అధిగమించి సామాజికంగా, రాజకీయంగా మరింత అభివృద్ధి చెందేందుకు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరంఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి సంస్థను బలోపేతం చేసి ప్రతి మాదిగ కుటుంబాన్ని ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా చౌట బాలరాజ్, ఉపాధ్యక్షులు కొయ్యల శివ ,కార్యదర్శులు కొయ్యల ,బ్రహ్మం, చాట్ల యుగేందర్, ప్రధాన కార్యదర్శి,కొయ్యలఆంజనేయులు బర్పటి,వెంకటేష్, సంయుక్త కార్యదర్శి,కొయ్యల జై సింగ్, ప్రచార కార్యదర్శి, బోల్లి శ్రీనివాసులు,కార్యవర్గ సభ్యులు,కె.మల్లేష్. కె.బ్రహ్మం,కె.పర్వతాలు.కె.విజయ్ ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# విక్షత్ భారత్-రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) గ్యారంటీ (విబి-జి రామ్ జి) ఉద్యోగుల సమస్యలు ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తుంది

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**
**- తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**



వనపర్తి జిల్లా ప్రతినిధి అగష్టు 03 (ప్రజా దర్బార్ ): వనపర్తి జిల్లాలో అన్ని మండలాల విక్షత్ భారత్-రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) గ్యారంటీ (విబి-జి రామ్ జి) ఉద్యోగులు పెండింగ్ వేతనాలు తక్షణ విడుదల, క్యాడర్ స్ట్రెంత్ ఖరారు , పదోన్నతులు, బదలీలు,కెరీర్ అడ్వాన్స్ మెంట్ మొదలగు విషయాలపై తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఇట్టి విషయం పై స్పందించిన చిన్నారెడ్డి రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ దివ్య చీఫ్ మేనేజింగ్ ఆఫీసర్ కి ఆఫీస్ శ్రీధర్ కి ఫోన్ చేసివిక్షత్ భారత్-రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) గ్యారంటీ (విబి-జి రామ్ జి) ఉద్యోగులు డిమాండ్లపై చర్చించడం జరిగింది. అధికారులు కూడ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఉద్యోగుల పెండింగ్ వేతనాల తక్షణ విడుదల, క్యాడర్ స్ట్రెంత్ ఖరారు , పదోన్నతులు, బదిలీలు మరియు కెరీర్ అడ్వాన్ మెంట్ పాలసీ విధానాలపై వారి డిమాండ్ల ను పరిష్కరించడానికి ప్రజా ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ఒక్క పే స్కేలు అమలు విషయంపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మీరు మాట్లాడి వారి డిమాండ్ ను పరిష్కరించాలని అధికారులు సూచించారు. చిన్నారెడ్డి గారు కచ్చితంగా రేవంత్ రెడ్డి తో మాట్లాడి వారి యొక్క పే స్కేల్ ఫైలు తొందరగా క్లియర్ అవ్వే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.రూరల్ డెవలప్మెంట్లో ఇంద్ర క్రాంతి పథకం ఉద్యోగులు రెండు కళ్ల మాదిరిగా పనిచేస్తున్నారు. ఐకెపి వారికి పే స్కేల్ అమలు చేసి, వీరికి ఇవ్వకపోవడం సమంజసం కాదు అని, మీకు కచ్చితంగా నా మద్దతు ఉంటుందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బాలయ్య, కో కన్వీనర్ కోళ్ల సత్తన్న, టీపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, ఉద్యోగులు భాస్కర్, రామస్వామి,ముఖీద్ మరియు అన్ని మండలాలకు సంబంధింత అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్లకు ఘన సన్మానం



అమరచింత ఆగస్టు 3 (ప్రజా దర్బార్): నీట్ పరీక్ష ఫలితాల్లో అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులకు అమరచింత వాసి సయ్యద్ ఫరూక్ (బి , డి) ప్రాజెక్ట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సూచన మేరకు విద్యార్థులకు సోమవారం వారి నివాసాల వద్ద సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరచింతకు చెందిన ఖాజా హుస్సేన్ కుమార్తె నుజహత్,555 మహమూద్ కుమార్తె అసిఫా నౌసిన్ 440, శ్రీనివాసులు కుమారుడు జగన్ 441 మార్కులు సాధించారు. వీరికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని సయ్యద్ ఫరూక్ సంతోషం వ్యక్తం చేస్తూ ఈ సన్మాన కార్యక్రమాన్ని ఆయన సూచన మేరకు నిర్వహించారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించారని, భవిష్యత్తులో డాక్టర్లుగా రాణించి పేదలకు మెరుగైన వైద్యం అందించే దిశగా వారు కృషి చేయాలని సయ్యద్ ఫరూక్ ఆశాభావం వ్యక్తం చేశారు. బీడీ కార్మిక కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్ అజయ్, ఎండి అండ్ సారీ, షేక్ పాషా, కే వెంకటస్వామి పాల్గొన్నారు.

# పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది

## - జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్



నాగర్ కర్నూల్ ఆగష్టు3(ప్రజా ధర్బార్): నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రెడ్డి ఇటీవలే ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందనలు తెలిపి తన చేతుల మీదుగా సుధాకర్ రెడ్డి కి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్(ఏఎస్ఐ) హోదాకు సంబంధించిన స్టార్స్ అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, బాధ్యతలు మరింత పెంచుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి కష్టాన్ని సానుభూతితో వినడం, వారికి తక్షణ సహాయం అందించడం, న్యాయం జరిగేలా కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, నిరుపేదలు వంటి బలహీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రామ్ లాల్ , సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీపనులకు శంకుస్థాపన



ఊర్కొండ 3 ఆగస్టు (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం. ఈ రోజు జాకినాలపల్లి గ్రామంలో 6వ వార్డులో ఐదు లక్షల రూపాయ లవ్యయంతో అండర్డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. జాకినాలపల్లి గ్రామ సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలోమురుగునీటి సమస్యను పరిష్కరించేందుకుఅండర్ డ్రైనేజీ పనులుచేపట్టామని తెలిపారు.వర్షాకాలంలో నీరు నిలవకుండా దోమల బేడత లేకుండా దుర్వాసన రాకుండా ఈ పనులు ఎంతోఉపయోగపడతాయన్నారు.నాణ్యతతో కూడిన పనులు త్వరగా పూర్తి చేస్తామనితెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలే రాజశేఖర్, వార్డు సభ్యులు, జహంగీర్ బాబా,మహిపాల్,వెంకటేష్, శారదమ్మ, మాధవి, గ్రామపెద్దలు,యువకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## తల్లిపాల వారోత్సవాలు



వీపనగండ్ల ఆగస్టు.3(ప్రజా దర్బార).. వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం రోజు గోపాల్దిన్నె గ్రామపంచాయతీలో సర్పంచ్ దొడ్ల కవిత, గ్రామ కార్యదర్శి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు తల్లిపాలు చాలా శ్రేష్టకరమైన అంగన్వాడి కేంద్రంలో చిన్న వయసు పిల్లలకు బలమైన ఆహారం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని గ్రామస్తులు వారి చిన్న వయసు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపియగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ కర్ణాకర్, హెచ్ఎం శ్రీనివాసులు, అంగన్వాడి టీచర్ జానకి, హెల్పర్స్, ఆశా వర్కర్స్, బాలింత తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ప్రక్రియకు ఎన్నికలే ప్రాణవాయువు

## మండల విద్యాధికారి సి శ్రీనివాస్ రెడ్డి



తెలకపల్లి (ప్రజా దర్బార్) ఆగస్టు 3 ప్రజా స్వామ్య ప్రక్రియకు ఎన్నికలే ప్రాణవాయువు అని, ప్రజా సమస్యల పరిష్కారమే నిజమైనప్రజాస్వామ్యమని మండల విద్యాధికారి సి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోవిద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియనుఅవగాహన చేసేందుకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మల్లేష్ ఆధ్వర్యంలో విద్యార్థి మాదిరి ఎన్నికలునిర్వహించారు. నిజమైన ఎన్నికల మాదిరిగానోటిఫికేషన్ ప్రక్రియ నుండి నామినేషన్స్, ఉపసంహరణ ,పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన,ప్రచార ఘట్టం, షెడ్యూల్ ప్రకారం మాదిరి ఎన్నికలునిర్వహించారు. గ్రామ సర్పంచి బుగ్గ స్వామి,ఉప సర్పంచ్ సుల్తాన్, మరియు వార్డు సభ్యులు ఇందులో భాగస్వామ్య తమ ఓటును వేశారు. అదేవిధంగా మండలంలోని ఉన్నత పాఠశాలల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల యొక్క పాత్రను పరిశీలించిఅభినందించారు. విద్యార్థులలో నిజమైన ఎన్నికలకు అనుసరిస్తూ ఆసక్తితో బి ఎల్ ఓ మరియు మెడికల్ సిబ్బంది, సెక్యూరిటీఅధికారుల పాత్రలు ఎంతో చక్కగా నిర్వహించిన విద్యార్థులను సందర్శకులు అభినందించారు. పాఠశాల ముందు ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ వద్ద ప్రముఖులందరూ ఫోటో తీసుకున్నారు. పాఠశాల ప్రతినిధిగా పోటీలో లౌకిక, ప్రదీప్,ప్రవీణ్ ,శారద ,వినయ్ కుమార్ లు పోటీ చేయగా మొత్తం 222ఓట్లు పోల్ అవ్వగా ఇందులోఅందరికంటే ఎక్కువగా లౌకిక పదవ తరగతి అమ్మాయి 90 ఓట్లు సాధించి పాఠశాల ప్రతినిధిగాఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మల్లేష్

## విశ్వ మహాయజ్ఞానికి 51వేల విరాళం అందజేశారు



వెల్దండ అగష్టు 3 ( ప్రజాదర్బార్) కల్వకుర్తి పట్టణశీ ఒలో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి కాలచక్రమహాయజ్ఞానికి వెల్దండ బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జూలూరు బాలస్వామిసోమవారం విశ్వశాంతి మహా యజ్ఞ కమిటీ సభ్యులకు 51వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి కోసం శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి కోసం తన వంతు విరాళం అందించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ప్రజలందరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలాన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రమేష్ బాబుశ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

# జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## - జి. మధుసూదన్ రెడ్డి





మదనపురం ఆగస్టు 3 (ప్రజా దర్బార్): మదనపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని, అన్ని ప్రభుత్వ శాఖల పనితీరును సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఆర్అండ్బీ, ఉద్యానవన, ఎక్సైజ్, ఇరిగేషన్, ఫారెస్ట్, వెటర్నరీ తదితర అన్ని శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని సమావేశంలో వివరించారు.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా జవాబుదారీతనంతో చేస్తూ, ప్రభుత్వ పథకాల సంబంధించి సర్పంచులతో చర్చించి, సమన్వయంతో పని చేయాలి అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలి. అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి. రెవెన్యూ శాఖ భూ సమస్యలు, ప్రజల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతగానో మెరుగుపరిచిందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ తిరిగాయని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకం కు సంబంధించి, నూతన విబి-జి రాంజీ పనులపై అధికారులు సర్పంచ్ లకు అవగాహన కల్పించాలి, సర్పంచ్ లతో చర్చించి, ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలన్నారు. నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలి, రాబోయే సీజన్ ను దృష్టిలో ఉంచుకుని, మెడిసిన్ (డ్రగ్స్)ను అందుబాటులో పెట్టుకోవాలి. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి, త్వరలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్, ఎబి స్విచ్లు, పోల్స్ తదితర విద్యుత్ ఉపకరణాలు వస్తున్నాయని మండలాల వారిగా కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలి. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి. పశువైద్య సేవలను గ్రామస్థాయిలో మరింత సమర్థవంతంగా అందించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలు, మండల కేంద్రాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించాలి. రోడ్లు, భవనాల నిర్మాణ పనులను, నిర్ణీత గడువులో పూర్తి చేయించేలా అధికారులు కృషి చేయాలి. ఉ ద్యానవన పంటలను ప్రోత్సహించి, రైతులకు ఉద్యానవన పంటల గురించి అవగాహన కల్పించి, ఉద్యాన పంటల సాగును మరింతగా పెంచేలా హార్టికల్చర్ అధికారులు పనిచేయాలి, విద్య, వైద్యం, ఇరిగేషన్ శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టి మన ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మదనపురం మండలంలో 90% ఇండ్లకు గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మదనపురం మండలంలోని సరళసాగర్, నెల్విడి, కూరుమూర్తి రాయ ఎత్తిపోతల పథకాలను పట్టించుకోలే, మన ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల మరమ్మత్తుల కోసం 5 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాలలో 37.781. మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

ధరూరు ఆగస్టు 3 (ప్రజా దర్బార్): జోగులంబ గద్వాల జిల్లా ధరూరు మండలం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ఎగువ , దిగువ,జల విద్యుత్ కేంద్రాలు విద్యుత్ ఉత్పత్తి కొనసాగు తోంది. ఎక్కువ కర్ణాటక నుంచి భారీగా వరద నీరు చేరడంతో 11 యూనిట్లు ద్వారా ఉత్పత్తి చేపట్టినట్టు ఎస్ ఈ శ్రీధర్ తెలిపారు. ఎగువ కేంద్రంలో 234 మెగావాట్లు, దిగువ కేంద్రంలో 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 37. 781 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు తెలిపారు.



## గరిష్ట స్థాయికి నీటి మట్టం: 27 గేట్లు ఎత్తి 1.77 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల

**- ప్రాజెక్ట్‌కు భారీగా కొనసాగుతున్న ఇన్‌ఫ్లో**
**- ఉధృతంగా ఎగువ జూరాల, దిగువ జూరాల లో గల పవర్ హౌస్ లలో విద్యుత్ ఉత్పత్తి**

ఆత్మకూర్ , ఆగస్టు 3 ( ప్రజాదర్బార్): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్ట్‌కు వరద నీరు పోటెత్తుతోంది. ప్రస్తుతం జలాశయానికి 1,79,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో, అధికారుల అప్రమత్తమై 27 స్పిల్‌వే గేట్లను ఎత్తి 1,77,105 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ట నీటి మట్టానికి అతి సమీపంలోకి చేరుకోవడంతో దిగువ ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు,?ప్రాజెక్ట్ గరిష్ట నీటి మట్టం 318.516 మీటర్లు (9.657 టీఎంసీలు) కాగా, ప్రస్తుతానికి నీటి మట్టం 317.75 మీటర్లకు చేరుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 8.126 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇందులో వినియోగించుకోదగిన నీటి సామర్థ్యం 4.419 టీఎంసీలుగా నమోదైంది,?ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతికి అనుగుణంగా స్పిల్‌వే ద్వారా 1,39,185 క్యూసెక్కుల నీటిని నీటిపారుదల శాఖ అధికారులు దిగువకు వదులుతున్నారు. అలాగే, పవర్ హౌస్ ద్వారా 32,197 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ విద్యుత్ ఉత్పత్తిని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు,?వరద ఉధృతి మరికొద్ది గంటల పాటు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు మరియు మత్స్యకారులు నదిలోకి దిగవద్దని అధికారులు హెచ్చరించారు.

## చిన్నంబావిఎంపీడిఓ కార్యాలయంలో మండల స్థాయి సమీక్షా సమావేశం జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న డి ఎల్ పి ఓ రఘునాథ్ రెడ్డి



చిన్నంబావి, ఆగస్టు 3 (ప్రజా దర్బార్): చిన్నంబావి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జలసిరి కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయడం, అరుతడి (ప్రత్యామ్నాయ) పంటల సాగును ప్రోత్సహించడంపై అధికారులు చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ మరియు జిల్లా పంచాయతీ కార్యదర్శి పి. రఘునాథ్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రతి గ్రామంలో జలసిరి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి రైతు పొలంలో ఫామ్ పాండ్ ( పంట కుంట), ప్రతి గ్రామానికి ఊట కుంట నిర్మాణం చేపట్టడంతో పాటు, రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలని సర్పంచులు మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో , మండల ఎంపీడీఓ ఆదర్శ్ గౌడ్ , మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ రామస్వామి, ఎంపీఓ ధనుంజయ రాజు , ఏపీఓ వెంకన్న, మండల వ్యవసాయ అధికారి ఏజాజ్ అలీ ఖాన్, ఏపీఎం జానీ, అలాగే మండల స్థాయి అధికారులు, మండల పరిధిలోని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సి.సిలు, ఇతర సంబంధిత సిబ్బంది వివిధ గ్రామాల సర్పంచ్లు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.